సాక్షి
తూర్పుగోదావరి

ఆదివారం । 4 । ఫిబ్రవరి । 2024

వైఎస్సార్‌కు నివాళి



కిక్కిరిసిన జాతీయ రహదారి



● ఏలూరు.. జనహోరు



దెందులూరు సహారా గ్రౌండ్స్‌లో సిద్ధం సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

సార్వత్రిక పోరుకు 'సిద్ధం'

- ఎన్నికల శంఖారావం పూరించిన సీఎం వైఎస్ జగన్
- జన సునామీని తలపించిన దెందులూరు సహారా గ్రౌండ్స్
- కోస్తాంధ్ర నుంచి లక్షలాది మంది రాక
- మండుటెండను సైతం లెక్కచేయని వైనం
- అంచనాలకు మించిన జనంతో కిక్కిరిసిన ప్రాంగణం
- పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహం నింపిన ముఖ్యమంత్రి ప్రసంగం
- ఏలూరు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో సభ

సమరోత్సాహం

కృష్ణా, గోదావరి పరవళ్లు తొక్కినట్టుగా.. కొల్లేరు ఉప్పొంగినట్టుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారావం పూరిస్తూ ఏలూరు జిల్లా దెందులూరు వేదికగా నిర్వహించిన 'సిద్ధం' బహిరంగ సభ జన సునామీని తలపించింది.. నేల ఈనిందా.. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా పూర్వ ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. జై జగన్.. జైజై జగనన్న నినాదాలతో మార్మోగింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా మధ్యాహ్నం నుంచి ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకుని జననేత రాక కోసం ఎదురుచూశారు.

సాక్షి, భీమవరం: సార్వత్రిక ఎన్నికల భేరీ మోగిస్తూ ఏలూరు జిల్లా దెందులూరులోని సహారా గ్రౌండ్స్ లో శనివారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ 'సిద్ధం' భారీ బహిరంగ సభకు కోస్తాంధ్రలోని పూర్వ తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల పరిధిలో 50 నియోజకవర్గాల నుంచి వందలాది బస్సులు, వేలాది కారుల్లో లక్షలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. ఏలూరు చరిత్రలో ఇదే అతి పెద్ద సభ కావడం విశేషం. సీఎం జగన్ మధ్యాహ్నం 3.30 గంటలకు సభావేదిక వద్దకు రానుండగా గ్యాలరీల్లో కూర్చుని ఆయన్ను చూడాలన్న ఆశతో మండుటెండను సైతం లెక్కచేయకుండా మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకోవడం ప్రారంభించారు. మధ్యాహ్నం 2 గంటల సమయానికి 110 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుచేసిన గ్యాలరీలన్నీ జనంతో నిండిపోయాయి. గ్రౌండ్ ఖాళీ లేకపోవడం, అంచనాలకు మించి జనం రావడంతో మిగిలిన వారు సభా ప్రాంగణాన్ని ఆనుకుని ఉన్న జాతీయ రహదారిపై నుంచి సభను వీక్షించారు. మధ్యాహ్న సమయంలో 33 డిగ్రీలకు పైగా ఎండ ఉన్నా ప్రజలు ఏమాత్రం పట్టించుకోకుండా సీఎం జగన్ ప్రసంగాన్ని ఆద్యంతం ఆసక్తిగా ఆలకించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా దాహార్తిని తీర్చేందుకు ముందుగానే భారీ ఎత్తున గ్యాలరీల వద్ద చల్లటి మజ్జిగ ప్యాకెట్లను నాయకులు అందుబాటులో ఉంచారు.

18 నిమిషాల పాటు వాకింగ్‌వే పైనే..

మధ్యాహ్నం 3.45 గంటల సమయానికి సభా ప్రాంగణానికి చేరుకున్న సీఎం జగన్ వేదికపై ఉన్న నాయకులను పేరుపేరునా పలకరించారు. దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నేరుగా సభా ప్రాంగణం మొత్తం కవర్ చేస్తూ ఫ్యాను ఆకారంలో ఏర్పాటుచేసిన వాకింగ్‌వే పైకి చేరుకున్నారు. పది నిమిషాల పాటు ప్రజలందరికీ అభివాదం చేస్తూ వాకింగ్‌వే మొత్తం తిరగడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ప్రసంగం అనంతరం కూడా ఆయన మరోమారు వాకింగ్‌వే మీదుగా జనం మధ్యలోకి వచ్చారు. ఎనిమిది నిమిషాల పాటు ప్రజలను పలకరిస్తూ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. ఈ క్రమంలో ఒక యువకుడు సెల్ఫీ కోసం వాకింగ్‌వే పైకి దూసుకురాగా సెక్యూరిటీ ఆపు చేసే ప్రయత్నం చేసింది. సీఎం జగన్ వారిని వారించి యువకుడిని నవ్వుతూ పలకరించి సెల్ఫీ దిగారు.

ప్రగతిని వివరిస్తూ.. కుట్రలను ఎండగడుతూ..

సీఎం జగన్ దాదాపు 70 నిమిషాల పాటు ప్రసంగించి 57 నెలల్లో కనీవినీ ఎరుగని రీతిలో పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి తెచ్చిన విప్లవాత్మక మార్పులు వివరిస్తూ.. ప్రతిపక్షాల కుట్ర రాజకీయాలను ఎండగడుతూ పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహం నింపారు. 'దిగజారుడు పార్టీలన్నింటికీ జగన్ టార్గెట్, పేదల భవిష్యత్ టార్గెట్, సంక్షేమం టార్గెట్.. వారితో యుద్ధానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా..' అని సీఎం జగన్ అన్నప్పుడు 'ఎంతమంది కలిసొచ్చినా ఎదురించేందుకు మేం సిద్ధం' అంటూ ప్రజలు నినదించారు. 'కౌరవ సేనను మరలా ఓడించేందుకు.. మరో గొప్ప విజయం సాధించేందుకు మీరు సిద్ధమా' అని సీఎం జగన్ అన్నప్పుడూ 'మేము సిద్ధమే' అంటూ గొంతెత్తారు. సీఎం జగన్ ప్రసంగిస్తున్నంతసేపూ ఈలలు, చప్పట్లతో యువకులు, మహిళలు, అభిమానులు మద్దతు పలికారు. ప్రజల ఉత్సాహం చూసి ముఖ్యమంత్రి సైతం చిరునవ్వుతో అభివాదం చేశారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా 14 ఏళ్లు పనిచేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజలకు మంచి చేయకపోగా అవినీతి, అభూత కల్పనతో పాలన సాగించారని విమర్శించినప్పుడు 'నిజం' అంటూ ప్రజలు మద్దతు తెలిపారు. దుష్టచతుష్టయానికి దత్తపుత్రుడు తోడయ్యాడు.. ఒక్కరూ ఇక్కడ ఉండరూ అంతా నాన్ రెసిడెంట్ ఆంధ్రాస్ అన్నప్పుడు 'అవును' అంటూ గొంతు కలిపారు. ఇలా ఆద్యంతం సీఎం ప్రసంగం కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపింది.

సిద్ధం సభలో సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, రాష్ట్ర మంత్రులు తానేటి వనిత, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, పినిపే విశ్వరూప్, ఎంపీలు నందిగం సురేష్, కేశినేని నాని, మార్గాని భరత్, కోటగిరి శ్రీధర్, చింతా అనురాధ, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, వంగా గీత, మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, కురసాల కన్నబాబు, ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, ముదునూరి ప్రసాదరాజు, చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీలు కౌరు శ్రీనివాస్, జయమంగళ వెంకటరమణ, తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, చెరుకువాడ శ్రీరంగనాథరాజు, దూలం నాగేశ్వరరావు, తెల్లం బాలరాజు, మేకా వెంకటప్రతాప్ అప్పారావు, పుప్పాల వాసుబాబు, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, ఏలూరు, నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్తలు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, గూడూరి ఉమాబాల, పాలకొల్లు, చింతలపూడి సమన్వయకర్తలు గుడాల గోపి, కంభం విజయరాజు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.



సిద్ధం సభకు బయలుదేరుతున్న బస్సులను అమలాపురం మండలం నడిపూడి వద్ద జెండా ఊపి ప్రారంభిస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్



రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి సిద్ధ సభకు బయలుదేరుతున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ



రాజమహేంద్రవరం నుంచి దెందులూరు సభకు బయలుదేరుతున్న వాహనాలకు జెండా ఊపుతున్న ఎంపీ మార్గాని భరత్‌రామ్ తదితరులు



దెందులూరు సభకు హాజరైన రాజానగరం నియోజకవర్గ కార్యకర్తలతో ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా



విజయమే లక్ష్యంగా..



అభిమాన తరంగం.. వాకింగ్ వేపై నడుస్తూ అభివాదం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

తీన్‌మార్ నృత్యాలతో జోష్

యువకులు తీన్‌మార్ నృత్యాలు చేసుకుంటూ **సభా ప్రాంగణానికి చే**రుకున్నారు. సిద్ధం, సీఎం **జగన్ ఫ్లకార్డులతో** సభాప్రాంగణం వద్ద **యువత ఉత్సాహంగా** సెల్ఫీలు తీసుకోవడం **కనిపించింది. సభ** ప్రారంభానికి ముందు **సీఎం జగన్ పాలనలో** జరిగిన రాష్ట్రాభివృద్ధిని **వివరిస్తూ ప్రముఖ క**ళాకారిణి వంగపండు ఉష **బృందం సాంస్కృతిక** కార్యక్రమాలు అలరించాయి. **'గిరా గిరా** తిరుగుతుంది ఫ్యాను.. **అయ్యా నేను జగనన్న** ఫ్యాను' పాట ప్రాంగణంలోని **వారిలో ఫుల్**జోష్ నింపింది. యువ**కులు ఉత్సాహంగా కు**ర్చీల్లోంచి లేచి స్టెప్పులు వేసి కేరింతలు కొట్టారు. మధ్యాహ్నం 3.40 గంటల సమయానికి సభావేదిక సమీపంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు సీఎం జగన్ హెలికాప్టర్ చేరుకుంటున్న సమయంలో సభలోని జనం అంతా పైకి లేచి చేతులు ఊపుతూ స్వాగతం పలికారు.



మేము సైతం సిద్ధం



Bridal Wear | Sarees | Silks | Lehengas | Ready To Wear | Fusion Wear | Gowns | Everyday Ethnics

J N Road, Rajamahendravaram | Ph: 9100051224



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

తూర్పు గోదావరి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94932 06171 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

04-02-2024

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
అనపర్తి	రూ. 595/-
రాజానగరం	రూ. 690/-
రాజమండ్రి సిటీ	రూ. 720/-
రాజమండ్రి రూరల్	రూ. 720/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
కొవ్వూరు	రూ. 595/-
నిడదవోలు	రూ. 630/-
గోపాలపురం	రూ. 680/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 93981 89034

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

ఆన్‌లైన్‌లో అభ్యర్థుల జాబితా

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): జోన్‌–2 ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకుల పరిధిలో ఎంఎల్‌హెచ్‌పీ, సీహెచ్‌ఓ పోస్టుల భర్తీకి స్వీకరించిన దరఖాస్తుల ఫైనల్‌ సెలక్షన్‌ లిస్టు అన్ని జిల్లాల వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్‌ పి.పద్మాశశిధర్‌ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్‌ ధ్రువీకరణ పత్రాలు తీసుకుని స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఉన్న వైద్య ఆరోగ్య సంచాలకుల కార్యాలయానికి రావాలన్నారు.

RAJAMAHENDRAVARAM URBAN DEVELOPMENT AUTHORITY

'e' PROCUREMENT NOTIFICATION

Roc No. 69 /RUDA/2024. Dated: 01-02-2024

Tenders invited through ap e-procurement platform for 18 works with an estimated contract value of **Rs.4,18,49,051.00/-** from the eligible contractors in the following manner.

Eight Works :
Last date and time for downloading bid documents: **08-02-2024 upto 02-00 PM**
Last date and time for submission of bids: **08-02-2024 upto 02-30 PM**

Ten Works :
Last date and time for downloading bid documents: **12-02-2024 upto 02-00 PM**
Last date and time for submission of bids: **12-02-2024 upto 02-30 PM**

Tender Inviting Authority: **Vice-Chairperson, RUDA, Rajamahendravaram**
Mail: Call Centre Phone : **0883-2477122**
Further details can be seen at
'e' procurement market place @ **www.apeprocurement.gov.in**

Yours faithfully
B.Bala Swamy
Vice-Chairperson, RUDA, Rajamahendravaram

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతల పేరు & చిరునామా: శ్రీ నీలి శ్రీనివాసరావు, తండ్రి : ఎస్. చిన్న అప్పారావు, డి.నెం.3-126/ఎఫ్, ఆదిత్య నగర్, హుంకుంపేట, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా - 533103. శ్రీమతి నీలి జయదుర్గ, భర్త: శ్రీ నీలి శ్రీనివాసరావు, డి.నెం.3-126/ఎఫ్, ఆదిత్య నగర్, హుంకుంపేట, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా - 533103.
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.13-04-2022**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.13-04-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.17,82,286.09** పై (అక్షరాల పదిహేడు లక్షల ఎనభై రెండు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయల తొమ్మిది పైసలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.14.06.2022**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.20-06-2022**న (**ఈనాడు : తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్: తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)**) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.13-04-2022**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.2089/2015, తేది.11.06.2015, కడియం ఎస్ఆర్ఓ. ప్రకారం శ్రీ నీలి శ్రీనివాసరావు, తండ్రి : ఎస్. చిన్న అప్పారావు గారి పేరున గల ఆస్తి : షెడ్యూలు-ఏ: తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిష్ట్రార్, మోరంపూడి గ్రామం, హుంకుంపేట గ్రామ పంచాయితీ, రాజమండ్రి రూరల్ మండలం వద్ద మొత్తం 501.70 చ॥గజల మొత్తం విస్తీర్ణంలో 1/16వంతు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 31.35 చ॥గజలు (26.21 చ॥మీలు) విస్తీర్ణంలో నిర్మించిన "నిఖిల్ కృష్ణ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ **హద్దులు : తూర్పు** : 82.00 అ॥లు - అక్బర్ అలీ గారికి చెందిన స్థలం, **పడమర** : 74.50 అ॥లు - ప్లాట్ నెం.71, 72, **ఉత్తరం** : 70.00 అ॥లు - సత్యవోలు సుబ్రమణ్యం గారికి చెందిన భూమి, **దక్షిణం** : 45.00 అ॥లు - రోడ్డు.
షెడ్యూలు-బి: నిఖిల్ కృష్ణ ఎన్‌క్లేవ్ మూడవ అంతస్తు నందు 1000 చ॥అ॥లు ప్లింత్ ఏరియా (ప్లింత్, కామన్ ఏరియా, బాల్కానీలు)తో, అన్ని ఈజిమెంట్ హక్కులతో గల ఫ్లాట్ నెం.టి-1. **హద్దులు : తూర్పు** : ఓపెన్ టు స్కై, **పడమర** : ప్రధాన ద్వారం మరియు కామన్ కారిడార్, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.టి-2.

తేది: 03-02-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆడుదాం ఆంధ్రా.. సువర్ణావకాశం

- కలెక్టర్‌ మాధవీలత
- అట్టహాసంగా ముగిసిన జిల్లా స్థాయి పోటీలు



ముగింపు సభలో ప్రసంగిస్తున్న కలెక్టర్‌ మాధవీలత

ప్రకాశంనగర్‌ (రాజమహేంద్రవరం): గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులను గుర్తించి, ప్రోత్సాహం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహించడం సువర్ణ అవకాశమని కలెక్టర్‌ కె.మాధవీలత అన్నారు. స్థానిక ఆర్ట్స్‌ కళాశాలలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రీడా సంబరాలు శనివారం అట్టహాసంగా ముగిశాయి. క్రికెట్‌, బ్యాడ్మింటన్‌, వాలీబాల్‌, కబడ్డీ, ఖోఖో క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించారు. ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్‌ మాట్లాడుతూ, జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్రా విజేతలకు ప్రభుత్వం ప్రకటించిన నగదు పురస్కారాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని తెలిపారు. విశాఖలో ఈ నెల 9 నుంచి 13 వరకూ జరిగే రాష్ట్ర స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీల్లో పాల్గొని, జిల్లాకు పతకాలు సాధించాలని విజేతలను కోరారు. భవిష్యత్తులో గ్రామీణ మహిళా క్రీడాకారులకు ప్రత్యేకంగా క్రీడాపోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామని చెప్పారు. క్రీడా పోటీల్లో పాల్గొనే వారి ఖర్చులను ప్రభుత్వమే భరిస్తూ, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్‌ కలెక్టర్‌ ఎన్‌.తేజ్‌భరత్‌, క్రీడా అంబాసిడర్‌, జాతీయ బీచ్‌ వాలీబాల్‌ క్రీడాకారిణి వై.లలితాదేవి కూడా ప్రసంగించారు. ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రీడా ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా వాలీబాల్‌ అసోసియేషన్‌ కార్యదర్శి కె.యశ్వంత్‌, టెన్నిస్‌, ఫుట్‌బాల్‌ క్రీడాకారులు పి.శివాజీ, కె.రాజేష్‌, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి డీఎంఎం శేషగిరి, ఆర్‌డీఓ ఎ.చైత్రవర్షిణి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారాలకు కార్మిక శాఖ లైసెన్సు తప్పనిసరి

సహాయ కార్మిక కమిషనర్‌ బీఎస్‌ఎం వలీ


మాట్లాడుతున్న సహాయ కార్మిక కమిషనర్‌ వలీ, డిప్యూటీ కమిషనర్‌ ఆఫ్‌ లేబర్‌ కాకినాడ శ్రీనివాస్‌

సీటీఆర్‌ఐ (రాజమహేంద్రవరం): వ్యాపారులు తప్పనిసరిగా కార్మిక శాఖ లైసెన్సు పొందాలని సహాయ కార్మిక కమిషనర్‌ బీఎస్‌ఎం వలీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని దుకాణాలు, వాణిజ్య, వ్యాపార సంస్థలు, మోటారు రవాణా వాహన యాజమాన్యాలు, భవన, ఇతర నిర్మాణ సంస్థలు, కాంట్రాక్టు లేబర్‌ని వినియోగించే కాంట్రాక్టర్లు, ప్రధాన ఎంప్లాయర్లు, అంతర్‌ రాష్ట్ర వలస కార్మికులను వినియోగించే సంస్థలు, యజమానులు విధిగా కార్మిక చట్టాల కింద ఈ నెల 29వ తేదీ లోపు ఇంటిగ్రేటెడ్‌ రిజిస్ట్రేషన్‌ చట్టం 2015 ప్రకారం రిజిస్ట్రేషన్‌ సర్టిఫికెట్‌ పొందాలన్నారు. శనివారం రాజమహేంద్రవరంలోని కార్మిక శాఖ కార్యాలయంలో ది చాంబర్‌ ఆఫ్‌ కామర్స్‌, వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు, యజమానులతో సమావేశం నిర్వహించారు. వలీ మాట్లాడుతూ వివిధ కార్మిక సంఘాలకు ఆంధ్రప్రదేశ్‌ దుకాణాలు, సంస్థల చట్టం ప్రకారం ఆయా సంస్థలన్నీ విడివిడిగా కాకుండా ఇంటిగ్రేటెడ్‌ రిజిస్ట్రేషన్‌ యాక్ట్‌ 2015 కింద కార్మిక చట్టాలన్నింటికీ ఒకే రిజిస్ట్రేషన్‌ లైసెన్సు పొందే వెసులుబాటు ఉందన్నారు. ఇది వరకే కార్మిక చట్టాల కింద రిజిస్ట్రేషన్‌ చేసుకున్న సంస్థలు వాటిని రెన్యువల్‌ చేసుకోవాలని కోరారు. 29వ తేదీలోపు రిజిస్ట్రేషన్‌ చేసుకోవాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్‌ ఆఫ్‌ లేబర్‌ కాకినాడ పి.శ్రీనివాస్‌, రాజమహేంద్రవరం చాంబర్‌ ఆఫ్‌ కామర్స్‌ ప్రతినిధులు, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పందిపై పులి పంజా

- కరగపాడు పంట పొలాల్లో సంచారం
- వణికిపోతున్న ప్రజలు


ట్రాప్‌ కెమెరాకు చిక్కిన పెద్దపులి


పులి దాడిలో మృతి చెందిన పందిని పరిశీలిస్తున్న అటవీ అధికారులు

దేవరపల్లి: వారం రోజులుగా మెట్ట ప్రాంతంలోని పలు గ్రామాల ప్రజలను హడలెత్తిస్తున్న పెద్దపులి తాజాగా ఓ పందిపై పంజా విసిరి, హతమార్చింది. ద్వారకా తిరుమల, నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం మండలాల్లో సంచరించిన ఈ పులి శుక్రవారం రాత్రి గోపాలపురం మండలం కోమటికుంట, కరిచర్లగూడెం గ్రామాల సమీపంలోని మాతంగమ్మ మెట్ట పైకి చేరుకుంది. అది కరగపాడు గ్రామ శివారున ఉన్న రిజర్వ్‌ ఫారెస్ట్‌కు చేరిందని, అక్కడి నుంచి పాపికొండలు అభయారణ్యంలోకి వెళుతుందని అటవీ శాఖ అధికారులు శుక్రవారం ప్రకటించారు. వారు అప్రమత్తం చేయడంతో కరగపాడు గ్రామస్తులు రెండు రోజుల నుంచి పొలాలకు వెళ్లకుండా బిక్కుబిక్కుమంటూ ఇళ్లల్లోనే ఉంటున్నారు. రిజర్వ్‌ ఫారెస్ట్‌లో పులి పాదముద్రలను గుర్తించిన అధికారులు ట్రాప్‌ కెమెరాలు అమర్చారు. టైగర్‌ టీం ఆయా గ్రామాల్లో పర్యటించి పెద్దపులి పాదముద్రలను, పులి ఎటువైపు వెళ్తోందనేది గమనిస్తోంది.

కరగపాడును ఆనుకుని ఉన్న జీడిమామిడి, మొక్కజొన్న చేలల్లో పెద్దపులి శుక్రవారం రాత్రి సంచరించినట్టు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన రైతు జక్కు అచ్చయ్య పొలంలో పెంచుకుంటున్న పందిపై ఆ పులి దాడి చేసి, హతమార్చింది. పందిపై దాడి చేసిన సమయంలో అక్కడున్న కుక్కలు అరవడంతో పులి అక్కడి నుంచి జారుకున్నట్టు భావిస్తున్నారు. దీనిపై అటవీ అధికారులకు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు. ఆ పందిని జిల్లా అటవీ అధికారి నాగరాజు ఆధ్వర్యాన సిబ్బంది పరిశఖులించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, పందిని తాడుతో కట్టడం వల్ల పులి తీసుకువెళ్లలేకపోయిందని అన్నారు. పులి సంచారం నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉదయం 9 గంటలు దాటిన తర్వాతే పొలాలకు వెళ్లాలని, పశువులను ఇళ్ల వద్దకు చేర్చుకోవాలని సూచించారు. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత ఇళ్లకే పరిమితం కావాలని అన్నారు. కరగపాడు అడవిలో ఏర్పాటు చేసిన ట్రాప్‌ కెమెరాకు పులి చిక్కిందని ఆయన తెలిపారు. అది ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై శ్రీశైలం టైగర్‌ టీం పరిశీలన చేస్తోంది. ఆ పులి రిజర్వ్‌ ఫారెస్ట్‌లోకి వెళ్లి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో ఎఫ్‌ఆర్‌ఓలు ధనరాజు, దావీదురాజు, డీవైఆర్‌ఓ వేణుగోపాల్‌, ఎఫ్‌బీఓ కార్తీక్‌, ఏలూరు, జంగారెడ్డిగూడెం సబ్‌ డీఎఫ్‌ఓలు పాల్గొంటున్నారు.

గోదావరిలోకి దూకి వ్యక్తి ఆత్మహత్య


గోదావరిలో దూకి చనిపోయిన శ్రీనివాస్‌

కొవ్వూరు: రోడ్డు కం రైలు వంతెన నుంచి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణ సీఐ వి.జగదీశ్వరరావు కథనం ప్రకారం.. శనివారం స్థానిక రోడ్డు కం రైలు వంతెనపైకి మోటార్‌ సైకిల్‌పై తాళ్లపూడి మండలం అన్నదేవరపేటకు చెందిన ఎడ్లపల్లి శ్రీనివాస్‌ (48) వచ్చాడు. బ్రిడ్జిపై మోటారు సైకిల్‌, చెప్పులు ఉంచి నదిలో దూకేశాడు. దీనిని గుర్తించిన స్థానికులు కొవ్వూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి అతను దూకిన ప్రదేశంలో గాలించగా శ్రీనివాస్‌ మృతదేహం లభ్యమైంది. మోటారు సైకిల్‌లో దొరికిన ఐడీకార్డు ఆధారంగా మృతుడి వివరాలను తెలుసుకున్నారు. మృతుడి ఇద్దరు ఆడపిల్లలు పాముకాటు కారణంగా మృతి చెందారని, తర్వాత రెండు మూడేళ్లకే అనారోగ్య కారణాలతో భార్య, తండ్రి చనిపోయారని గుర్తించారు. దీంతో శ్రీనివాస్‌ మానసిక స్థితి సక్రమంగా ఉండడం లేదని తమ ప్రాథమిక విచారణలో తేలిందని సీఐ వి.జగదీశ్వరరావు తెలిపారు. గతంలో సగ్గొండ ఆంధ్రా షుగర్స్‌లో అతను పనిచేశాడన్నారు. పదేళ్ల కిందట పిల్లలు చనిపోయిన తర్వాత ఫ్యాక్టరీలో మానేశాడన్నారు. ఫ్యాక్టరీ నుంచి అందిన సొమ్ము ద్వారా జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం శ్రీనివాస్‌తో పాటు వృద్ధురాలైన తల్లి ఉంది. ఆరేళ్ల చిన్నారిని పెంచుకుంటున్నట్లు అంటున్నారు. అతని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. శ్రీనివాస్‌ మృతికి దారితీసిన పరిస్థితులు ఏంటనేది ఇంకా తెలియరాదని సీఐ వివరించారు.

శ్రీవేంకటేశం.. సదా స్మరణం


ప్రత్యేక అలంకరణలో వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి

ఆత్రేయపురం: గోవింద నామస్మరణతో కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి క్షేత్రం మార్మోగింది. శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన, ఏడు వారాల నోము ఆచరిస్తున్న భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. ఉదయం స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అర్చకులు అలంకరించారు. ముందుగా భక్తులు గౌతమీ గోదావరిలో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలయ ఆవరణలో వేంకటేశ్వరస్వామి క్షేత్రపాలకుడు అన్నపూర్ణా సమేత విశ్వేశ్వర స్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఈ ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్‌ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, సిబ్బంది పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ స్వామివారికి ప్రత్యేక దర్శనం, అన్నప్రసాద విరాళాలు, సేవలు, లడ్డూ విక్రయం, ఆన్‌లైన్‌ సేవల ద్వారా సుమారు రూ.34,29,585 ఆదాయం సమకూరిందన్నారు. ఎస్సై బీవై కిరణ్‌కుమార్‌ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ఐఎస్‌టీఎస్‌కు అంతర్జాతీయ అవార్డు



కిరణ్‌బేడీ నుంచి అవార్డు అందుకుంటున్న ఉపేంద్రరెడ్డి

రాజానగరం: తూర్పుగానుగూడెంలో ఉన్న ఐఎస్‌టీఎస్‌ మహిళా ఇంజినీరింగ్‌ కళాశాలకు అంతర్జాతీయ అవార్డు లభించింది. సింగపూర్‌లోని గ్రాండ్‌ కోప్‌థార్న్‌ వాటర్‌ ఫ్రంట్‌లో జనవరి 31న ఆసియా టు డే నిర్వహించిన 'ఆసియా లీడర్స్‌ ఎక్సలెన్స్‌ అవార్డ్స్‌ 2024' కార్యక్రమంలో పుదుచ్చేరి మాజీ గవర్నర్‌ కిరణ్‌బేడీ నుంచి ఈ అవార్డును అందుకున్నానని కళాశాల చైర్మన్‌ కె.ఉపేంద్రరెడ్డి తెలిపారు. సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ One Sitting D.Ed, B.ED, BPED, ALL Degrees. Contact: Cell: 81435 83986. [L-806358]

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకనే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, B.Li.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్ : 99494 82757, 98495 82043 [V-2367]

Real Estate

■ రాజమండ్రి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఇల్లు, ఇళ్ళ స్థలాలు, అపార్ట్మెంట్స్ పొలాలు కొనుటకు, అమ్ముటకు సంప్రదించండి. ✆ : 91216 27234 [R-6409]

SHOP FOR SALE

■ కాకినాడ, రాయుడుపాలెం CTC చర్చి వీధిలో వాటర్‌ప్లాంట్ దగ్గర బడ్డీ కొట్టు సామాన్లుతో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ : 70321 63878 [R-233]

GODOWN FOR SALE

■ కాకినాడలో 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 8000 చ॥ అ॥ మొత్తం లేదా విడిగా (4x365 చ॥గ॥లు) నెలకు 1,00,000 (లక్ష) పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకమునకు కలదు. ✆ : 99493 43008 [R-221]

COMMERCIAL FOR SALE

■ Very Good Commercial Show Room Land NH-16 Facing 4.06 Aceras Beside COCO Farms Gollaprolu E.G. Dist. Ph : 98481 94304 [V-903]

HOUSE FOR SALE

■ కాకినాడ ఇంద్రపాలెం, తారకరామనగర్‌లో డో.నెం. 2-208/1 వెస్ట్ ఫేసింగ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ 121.20 గజాల్లో 2 బెడ్‌రూమ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. Negotiable ✆ : 90005 25606 [R-2081]

■ 267 Sq.yds 2 Roads Corner Bit, North Facing House Site For Sale at MIG-16, H.B.Colony, Amalapuram. Ph : 94403 87989, 92466 43775 [V-2629]

FLAT FOR SALE

■ రాజమండ్రి హుకుంపేట చైతన్య నగర్‌లో మసీదు దగ్గర వెస్ట్ ఫేసింగ్‌గల న్యూ 3 BHK Flats గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి అమ్మకం. ఫోన్ : 98660 14747 [V- 2369]

BUILDING FOR SALE

■ రాజమండ్రి రంభా ఊర్వశి దగ్గరలో సోమాలమ్మ గుడి వెనుక రెండవ వీధి కొత్తపేటలో 50 గజాల్లో East Facing మూడంతస్తుల బిల్డింగ్ (2 BHK+2BHK +1 Pent House) అమ్మబడును. ✆ 9989788262 [C-777494]

LAND FOR SALE

■ కాజులూరు మండలం, తనుకువాడ గ్రామంలో రోడ్డుకు చేర్చి 2 ఎకరాలు పంట పొలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9701379170 [G-8172]

■ బొమ్మూరు to రాజవోలు AMG కి 1/2కి.మీ. దూరంలో W/F 85 గజాలు, గ: 10000 రూ., N/F 65 గజాలు గ: 9000 మరియు కొంద గుంటూర్ అప్రూవల్ E/F 85 గజాలు, చ॥గ॥ 10000/-కే అమ్మకం ✆ 7386888666 [C-777497]

SITE FOR SALE

■ రాజమండ్రి లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలో వినాయకుడిగుడి దగ్గర MIG లో, 266 చ.గ. S/F స్థలం అమ్మబడును. కాంటాక్ట్ ✆ : 99510 20883 (నో బ్రోకర్స్) [R-1184310]

■ రాజమండ్రి కోలమూరు పంచాయితీ పరిధిలో HCDC Layout నందు E/S Facing గల 245 గజములు స్థలము అమ్మకము. ✆ : 99853 34527 [R-1184311]

COMMERCIAL SPACE FOR RENT

■ 100% వాస్తుతో కమర్షియల్ కాంప్లెక్స్ అద్దెకు కలదు. బాంక్, జ్యువెలరీషాప్, బైక్, బట్టల షోరూమ్, హాస్పిటల్, మందులు, బేకరీ షాప్‌లకు అనువుగా వుండే స్పేస్ కలదు. సూర్య కాంప్లెక్స్ సూర్యనారాయణమూర్తి టెంపుల్ ఎదురుగా, మెయిన్ రోడ్, గొల్లమామిడాడ ✆ 81431 85666, 98492 50666 [C-777484]

RENT

■ రాజమండ్రి, లాలా చెరువు NH కి దగ్గర ఉన్న 2800 sft Godown for Rent. Mob: 9916499111 [H-08779]

PLOT FOR SALE

■ రాజమండ్రి దివాన్ చెర్వు దగ్గర BVC కాలేజ్ ప్రక్కన సువర్ణ భూమి లే అవుట్‌లో అన్ని సౌకర్యములతో సైట్లు అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ : 94945 52267 & 94413 95925 [R-334]

■ రాజమండ్రి సమీపంలో పుణ్యక్షేత్రం దగ్గర జైన్ సిటీలో 185 గజాలు పార్క్ ఎదురుగా DTCP అప్రూవల్ 63వ నెంబర్ కార్నర్ బిట్ అమ్మకమునకు కలదు. ఫోన్ : 98481 04819 [V-2337]

■ యానాం బైపాస్ దగ్గరలో డా॥ Y.S. రాజశేఖర్‌రెడ్డి గారి విగ్రహం దగ్గర చైతన్య టెక్నో స్కూలు ప్రక్కన (20x60) 133 గజాల కమర్షియల్ సైట్ అమ్మకానికి కలదు. ఫోన్ : 98665 89126 [V- 2345]

■ పుణ్యక్షేత్రం నుంచి సంపత్‌నగర్ వెళ్ళే దారిలో ఇస్కాన్ మందిరం ప్రక్కన 470 గజాలు DTCP అప్రూవ్డ్ సౌత్ ఫేసింగ్ (మంచి కొలతల గల) స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్ : 93916 64047 [V- 2370]

TO-LET

■ రాజమండ్రి మోరంపూడి LIC బిల్డింగ్ దగ్గర 2000 Sft. గల 2nd Floor ఫ్లాట్ రెంట్‌కు ఇవ్వబడును. రెంట్ రూ.45000/- ఆసక్తికలవారు సంప్రదించవలసిన ఫోన్ ✆ : 80088 84256 [R-6501]

Services

■ వ్యవసాయ భూములకు, రైతులకు, ఇండస్ట్రీలకు, వ్యాపారస్తులకు, పర్సనల్స్‌కు, తక్కువ వడ్డీకి సహాయం చేయబడును సంప్రదించండి: 7997441253. [H-801581]

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆:81252 89766, 73966 71666 [R-6587]

FOR SALE

■ కాయిన్స్, నోట్లు సేకరించే వారికి 200 దేశాల ఫారిన్ కరెన్సీనోట్లు, కాయిన్సు అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్రదించండి :✆ : 98486 03079 [R-1171287]

BUSINESS OFFER



■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేక్ఓవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు, ✆ 9773917835. [T-1261198]

ఓల్డేజ్ హోం

■ సాయి హోంకేర్ & ఓల్డేజ్: వృద్ధులకు, పేషంట్లకు అన్ని రకముల సేవలకు 24 గం. అటెండర్స్‌ను పంపగలము. (ఆయాలు, అటెండర్స్ కావలెను జీ+భో+వ ఫ్రీ) ✆ 7569630177, 9398866009. [B-1206329]

MARRIAGE BUREAU



■ HAPPY మ్యారేజెస్ - RJY - కాపు వరులకు సంప్రదాయ వధువులు కావలెను. కాపు, విశ్వబ్రాహ్మణ, బ్రాహ్మణ, పద్మశాలి, వైశ్య, రెడ్డి, రాజుల సంబంధాలకై సంప్ర॥ ✆ : 93473 96153 [R-307]

Wanted

■ బ్యూటీషియన్ కావలెను. Training Classes ఇవ్వబడును. ధవళేశ్వరం. ✆ : 88858 85406 [R-6410]

■ కాకినాడలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో M/F 1) వంటవారు (చెఫ్) 2) టిఫిన్ మాస్టారు, హెల్పర్/పార్సిల్ బాయ్ 3) జ్యూస్‌లు చేయుటకు 4) కారు, ఆటో డ్రైవర్ కావలెను.✆ : 99493 43008 [R-235]

■ తుని దగ్గర ఇంట్లోనే ఉంటూ, ఇంటిపని, వంటపని చేయుటకు ఏ బాదరబందీ లేని ఆడ పనిమనిషి కావలెను. ఆసక్తికరమైన జీతం + రూమ్ సౌకర్యం కల్పించబడును. ✆ : 91434 44888 [R-1171295]

■ అటెండర్లు కావలెను. కాకినాడలో గల ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు అటెండర్లు కావలెను. సంప్రదించవలసిన నెంబర్లు ✆ : 96400 72666, 87902 94729 [R-2082]

■ Wanted Office Assistant (Female) with good Computer Knowledge to work in a reputed Educational Institution at Kakinada Contact : ✆ : 96400 72666, 87902 94729 [R-2083]

■ Wanted Public Relation Officer (PRO) to work Full Time/Parttime in a reputed Educational Institution at kakinada Contact : ✆ : 96400 72666, 87902 94729 [R-2084]

■ Wanted Health Insurance Sales Executives in East & West with 1 year. Experience & Degree. Salary : 20,000 to 25,000 + Incentive ✆ : 988 515 9888 [R-159]

■ సిద్ధార్థ చిల్డ్రన్స్ క్లినిక్ నందు NICU లో పని చేయుటకు ANM/ GNM చేసిన అనుభవం ఉన్న నర్సులు మరియు కంప్యూటర్ నాలెడ్జి గల రిసెప్షనిస్ట్, ఫార్మాసిస్ట్ కావలెను. కాకినాడ. ✆ : 94406 94269 [R-226]

■ కాకినాడ ఆటోనగర్ నందు డోర్స్ కంపెనీలో పని చేయుటకు అనుభవం కలిగిన వెల్డర్లు మరియు వెల్డింగ్ హెల్పర్స్ (M) కావలెను. ✆ 93464 19999 [B-559]

■ హైదరాబాద్ హాస్టల్‌లో పని చేయుటకు వంట మాస్టర్ ఫ్యామిలీ, టిఫిన్ మాస్టర్ ఫ్యామిలీ, కటింగ్ మాస్టర్ ఫ్యామిలీ & సర్వీసు బాయ్స్ కావలెను. మంచి జీతం+భోజనం+వసతి సంప్ర: 9949633117. [H-787927]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు టెలికాలర్స్ మరియు డిజిటల్ మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. ఫోన్ : 90002 54494, 79938 36655 [V- 2380]

■ Work from Experience Marketing Executives for Car Loans, Salary 20K+Incentives,Rajamundry Location, Contact : ✆ 90301 00111. [T-4884]

■ ప్రముఖ కంపెనీలో రాజమండ్రి కేంద్రంగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: డిగ్రీ, జీ + ఇన్సెంటివ్. Contact: 63099 88889, 99697 69903 [S-189864]

■ జాబ్ గ్యారంటీ జీతం: 18–30 వేల వరకు, ఫ్రీరూం+భోజనం ఇచ్చి మహిళలు/పురుషులకు జాబ్స్. ఏజెంట్లు కావలెను. (1 మనిషికి 5000/- కమీషన్). ఫోన్: 8886733009. [HA-10848]

■ న్యూఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబంలో 1 సం వయస్సు గల బాబును చూసుకోవడానికి కేర్ టేకర్ కావలెను. వసతి భోజనం కలదు. ✆ 93969 71848. [O-759040]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 18K. ఫోన్: 9160900024/9640400073. [HA-1168]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926. [M-1233769]

■ విజయవాడలో ఇంటివద్దనే వుండి పేషెంట్‌లను /పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం వున్న M/F కేర్ టేకర్స్ / నర్సులు కావలెను. రూమ్+భోజనం + మంచి జీతం ✆ 91608 35559, 78158 35561 [B-623]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్స్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో నర్సులు, కాంపౌండర్స్, లేడీ సూపర్‌వైజర్స్, ఆయాలు, భార్యాభర్తలు & గార్డెన్ వర్క్ ఆఫులను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-13030]

■ హైదరాబాద్ ఇంట్లో ఉంటూ వంట చేయుటకు ఆడ వంట మనిషి కావలెను. ఏరియా సికింద్రాబాద్, బోయిన్‌పల్లి. సంప్ర: 7013046377. [HA-384]

■ హైదరాబాదులో మా ఇంట్లోనే ఉండి 4 సం॥ల పాప పనులు చేయుటకు 20 నుండి 45 సం॥లు గల ఏ బాదర బందీలేని స్త్రీ కావలెను. నెల, నెలా పెన్షన్ కలవారు సంప్రదించవద్దు. ✆ : 86395 44676, 90638 51568 [R-232]

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239962]

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. ✆ 6301053500, 92814 52828 [B-1255426]

■ పైడా కాలేజీ పటవలయందు పని చేయుటకు టెలికాలర్స్, ల్యాబ్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హాస్టల్ వార్డెన్ (M) కావలెను. జీతం: 10000 - 15000. వివరాలకు ఫోన్: 7382456539, 9494519233 [HA-8690]

■ బాలాజీ గ్రూప్ (A.P., T.S & న్యూ ఢిల్లీ నెం-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల,పేషెంట్ల సేవకు, ఇంటి /వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9553481177 / 9505701122. [H-787787]

■ Applications are Invited to teach the following subjects at an International School @ Rajahmundry for Grade -1 to 8 Subjects- Maths, Science, Social and Information & Communication Technology Experienced Pre-Primary teachers are required for Grade - Nursery to UKG contact- ✆ : 91157 99997, 91157 99998 [R-6403]

WANTED TEACHERS

■ Wanted Teachers to Teach Nursery - 10th Std., Qualification: Degree, B.Ed., Salary Negotiable, Attend Interview with Original Certificates on 5.2.24 to 8.2.24. Balamanikanta EM School, Dwarapudi, ✆ : 94946 56142, 94938 19142 [R-1184328]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140,
అమలాపురం-9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట: సెల్: 99516 02941, 08855-233559,
రామచంద్రపురం : సెల్: 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010